www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 24 డిసెంబర్ 2023
5
చిత్తూరు

జీతాలు పెంచు జగన్ గోవిందా..

- గోవిందా... గోవిందా ...
- అంగన్వాడీల పొల్లుదండాలు
- 12రోజూ కొనసాగిన సమ్మె

జీతాలు పెంచాలంటూ పొల్లుదండాలు పెడుతున్న అంగన్వాడీలు

కార్వేటినగరంలో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గోవిందా.... గోవిందా.. జీతాలు పెంచు జగన్ గోవిందా.. అంటూ వైకుంఠ ఏకదశిని పురస్కరించుకొని అంగన్వాడీలు చిత్తూరు సిడిపివో కార్యాలయం ఎదుట తమ జీతాలు పెంచాలని కోరుతూ పొల్లుదండాలు పెట్టారు. 12రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్వాడీలు వైకుంఠ ఏకాదశి రోజున సమ్మెలోనే ప్రత్యేకపూజలు నిర్వహించి జగన్‌కు మంచి బుద్ధిప్రసాదించి జీతాలు పెంచేలా చేయి దేవుడా అంటూ పొల్లుదండాలు పెట్టారు. అంగన్వాడీల పోరాటానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు సృజని, బుజ్జి ప్రేమ, ప్రభావతిలు మాట్లాడుతూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వకపోవడం వల్ల నేడు రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శిశుసంక్షేమశాఖ లబ్ధిదార్లు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్ల మొండిగా వ్యవహరిస్తే సమ్మెను ఉధృతం చేస్తామని 25వ తేదీ లోపుగా తమ ప్రధాన సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే కలెక్టరేట్ ముట్టడి, ఛలో విజయవాడ నిర్వహించన్నట్లు తెలిపారు. కడప జిల్లాలో పోలీసుల ద్వారా అంగన్వాడీల నిర్భందించే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. చిత్తూరు ప్రాజెక్టు పరిధిలోని అర్బన్, రూరల్, గుడిపాల మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

కార్వేటినగరం : రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జరుగుతున్న అంగన్వాడీ సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్వేటినగరం ప్రాజెక్టులో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజు కూడా పస్తువులతో గోవింద నామస్మరణలతో అంగన్వాడీల సమ్మె కొనసాగింది. పండగల సందర్భంలో కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. సంబంధిత శాఖ మంత్రి తప్పుడు సమాచారంతో అంగన్వాడీలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నదని ఇలాంటి మోసాలను అంగన్వాడీలు గట్టిగా ఎదుర్కొంటారని హెచ్చరించారు. అంగన్వాడీలు ఒకరోజు టిహెచ్ఆర్ ఇవ్వకపోతే మెమో మీద మెమోలు ఇచ్చే అధికారులు ఇప్పుడు 12 రోజులుగా లబ్ధిదారులకు వస్తువులు ఇవ్వని సచివాలయ ఉద్యోగులను ఏమి చేస్తారని ప్రశ్నించారు. అంగన్వాడీలకు ఒక న్యాయం వారికి ఒక న్యాయమా అని అన్నారు. రేపు ఆదివారం రోజు కూడా అన్నిచోట్ల సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించాలని క్రిస్మస్ రోజు కూడా రిలే దీక్షలు చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మమత, రాధ, అంగన్వాడీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వికోట: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో శనివారం సిఐటియు మండల కార్యదర్శి అనిత ఆధ్వర్యంలో అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ప్రాజెక్ట్ కార్యదర్శి శ్యామల, అధ్యక్షులు జీవిత, సిఐటియు మండల కార్యదర్శి జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

పలమనేరు: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియూల ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీలు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గిరిధర్ గుప్త మాట్లాడుతూ ఇప్పటికే 12 రోజులుగా ఎన్ని రకాల అవరోధాలు సష్టించిన సమ్మె ముందుకి వెళుతున్నదే తప్ప వెనక్కి వచ్చే ప్రసక్తే లేదని, రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

బైరెడ్డిపల్లి: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం భిక్షాటన చేస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా గ్రామప్రధాన వీధుల్లో బైరెడ్డిపల్లి, పలమనేరు, వికోట మండలాలకు చెందిన అంగన్వాడీలు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, డిమాండ్లతో నినాదాలు చేస్తూ భిక్షాటన చేస్తూ నిరసన ప్రదర్శనలు చేశారు.

యాదమరి: అంగన్వాడీ వర్కర్స్ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె 12వ రోజుకు చేరుకుంది. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో శనివారం అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు షకీలా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమని దీనికి తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. మండలంలో చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ నాయకులు, వీఆర్ఏలు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలు మమత, ప్రమీల, అంబికా అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

వికోటలో..

యాదమరిలో..

బైరెడ్డిపల్లిలో..

పలమనేరులో..

ఉత్సాహంగా ఆడేద్దాం.. 'ఆడుదాం ఆంధ్ర'

ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజలు, యువత, విద్యార్థులు, మహిళలు.. ఉత్సాహంగా.. ఉల్లాసంగా 'ఆడుదాం ఆంధ్రా' క్రీడోత్సవాల్లో ఆటలు ఆడాలని ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి 'ఆడుదాం ఆంధ్ర' సన్నాహక ర్యాలీని ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్. అముద, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీలో విద్యార్థులు, యువత, ఉద్యోగులతో కలిసి అధికారులు ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చారు. ఈసందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ... ఈనెల 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువత విద్యార్థుల్లో ఉత్సాహం నింపడం కోసం ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో అన్ని వార్డు/గ్రామ సచివాలయాలు, మండల కేంద్రాల్లో ర్యాలీలో నిర్వహిస్తున్నట్లు ప్రజల్లో క్రీడలపై అవగాహనాన్ని పెంచడం, యువతలో ఆసక్తిని పెంపొందించడం కోసం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల్లో ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ పాల్గొని బహుమతులు గెలుచుకోవాలన్నారు. యువత, మహిళలు, విద్యార్థుల్లో దాగిన క్రీడాప్రతిభను వెలికి తీయడం కోసం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు గ్రామ /వార్డు స్థాయిలోనూ, జనవరి 10నుంచి మండల స్థాయిలో, జనవరి 24 నుంచి నియోజక వర్గ స్థాయిలో, జనవరి 31 నుండి ఫిబ్రవరి 5 వరకు జిల్లా స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఆడుదాం..ఆంధ్ర.. క్రీడోత్సవాలను విజయవంతం చేయడం కోసం అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల్లో వ్యాయామం, క్రీడలపట్ల ఆసక్తి పెంచడం కోసం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేయర్ అముద మాట్లాడుతూ క్రీడాకారులలో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి ఉద్దేశించిన ఈ క్రీడల్లో యువత విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పిడీలు పద్మనాభం, గంగాభవాని, డిపిఓ లక్ష్మి, సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ బాష, డిఎల్‌డిఓ రవికుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ, జిల్లా కార్మికశాఖ అధికారి ఓంకార్, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, సహాయకమిషనర్ గోవర్ధన్, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, సీఎంఎం గోపి పాల్గొన్నారు.

కళ్ల గంతలు, చెవిలో పువ్వుతో నిరసన

కళ్ల గంతలు చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు ప్రభుత్వతీరును నిశిస్తూ చెవిలో పువ్వ, కళ్ళగంతలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల జేఏసి నాయకులు శ్రీనివాస యాదవ్, లోకనాథం మాట్లాడుతూ నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న తమ సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించేత వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టంచేశారు. సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సురేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డి.విల్వనాథం, కష్ణ మూర్తి, శరత్‌బాబు, ప్రకాష్, ఐఈఆర్‌టి లావణ్య, దేవరాజ్, గీత, పిటిఐ హరి, వెంకటా చలపతిలతో పాటు సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో కారుణ్య నియామకాలు

కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న నగర మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థలో ఆరుగురికి కారుణ్య నియామకాలు ద్వారా ఉద్యోగ నియామకపత్రాలను నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ అందించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ నియామకపత్రాలను అభ్యర్థులకు అందించారు. నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మతిచెందిన ఆరుగురు ఉద్యోగులకు సంబంధించి.. వారి కుటుంబ సభ్యులకు వారి విద్యార్హతలు, అందుబాటులో ఉన్న పోస్టుల మేరకు నియామకాలు చేపట్టారు. జి.జయంతి (పీడబ్లు మేస్త్రి), బి.హేమావతి (పీహెచ్ వర్కర్), వి.నిరంజన్ కుమార్ (పీహెచ్ మేస్త్రి), బి.ఆర్.నీలవేణి (గ్యాంగ్ మజ్దూర్), ఎం.హరిప్రియా (క్లీనర్ కం వాచ్మెన్), ఎం.హేమంత్ కుమార్ (అటెండర్) పోస్టుల్లో నియమిస్తూ నియామక పత్రాలను అందించారు. ఈసందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ.. విధుల పట్ల అవగాహన పెంచుకోవాలని, చక్కగా విధులు నిర్వహించి నగరపాలక సంస్థకు మంచి పేరు తేవాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వార్డు స్థాయిలో పన్నుల వసూలు, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేకంగా దష్టి సారించాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కమిషనర్ 23వ వార్డు సచివాలయాన్ని (జానకారపల్లి) తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలో పన్నుల వసూలు, హౌసింగ్, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సంబంధిత వార్డు కార్యదర్శులతో సమీక్షించారు. వార్డు కార్యదర్శుల వారీగా రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. వార్డు సచివాలయంలో సంక్షేమ క్యాలెండర్‌ను తనిఖీ చేశారు. అనంతరం జనకారపల్లి పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల హాజరు పుస్తకాన్ని తనిఖీ చేశారు. కార్మికులతో మాట్లాడారు. పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారించాలని, స్థానిక ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీపురులు, పుష్కాట్ వీల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ అరుణ

ఎన్నికల ఏర్పాట్లను వివరించిన కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమగ్ర ప్రణాళికతో సాధారణ ఎన్నికల్లో నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రతినిధుల బందం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్రశర్మ సారథ్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024 సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై నోవాటెల్ హొటల్ విజయవాడలో రెండు రోజులపాటు జరిగిన సమావేశంలో రెండవ రోజు వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ వ్యాస్‌బీ స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్‌తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ హాజరయ్యారు. చిత్తూరు జిల్లాలో ఎన్నికల సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వివరించారు.

పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ఏర్పాట్లు వివరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

28న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు జ్యోతిరావు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతిరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలో కలెక్టరేట్ ముట్టడి కరపత్రాలను అధ్యక్షులు మురళి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫర్ బోర్డు సంక్షేమ నిధులను ప్రస్తుత ప్రభుత్వం ఖాళీ చేస్తున్నదని, రాష్ట్రంలో 30లక్షల మంది కార్మికులు ఉన్నారని వారికి అందాల్సిన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నుంచి నిధులు అందడం లేదని తెలిపారు. గుర్తింపు పొందిన భవన నిర్మాణ కార్మికులకు అనారోగ్యంతో మతి చెందినప్పుడు రూ.2.5లక్షల వరకు బీమా వర్తించేదని, కార్మికుడి కుమార్తెకు వివాహం చేసేటప్పుడు రూ.20వేలు వివాహ ఖర్చులకు అందించేదని ఇవన్నీ ఏపీ పటక పథకాలన్నీ రద్దుచేసి భవన నిర్మాణరంగంలో గల నిధులను వేరే పథకాలను మళ్ళించి భవననిర్మాణ రంగాన్నే నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లో భవననిర్మాణం నిధులు కార్మికులకే వెచ్చిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి కాకుండా ప్రభుత్వ పథకాలకు మళ్లించి కార్మికుల కడుపుకొడుతున్నారని ఆరోపించారు. న్యాయంగా తమకు చెందాల్సిన నిధులను భవన నిర్మాణ కార్మికుల కోసం కాకుండా ఇతర పథకాలకు మళ్లించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 28న గురువారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రతి భవన నిర్మాణ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కాంచీవరం సురేంద్ర, జిల్లా వ్యవసాయ కార్యదర్శి శంకరన్, భవన నిర్మాణ కార్మికులు షబ్బీర్, శ్రీరాములు, హేమంత్, చంద్రశేఖర్, శంకర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే.. తొలి ప్రాధాన్యత: ఎంపీపీ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం

ప్రజాసమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ సరిత అన్నారు. మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వపథకాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, లబ్ధిదారులకు గుర్తించాలని అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. కొత్తపల్లి సర్పంచ్ డివి.డిల్లెయ్య మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామపంచాయతీలో గల సమస్యలను పరిష్కరించాలని అధికారులను నిలదీశారు. వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ గాలిగుంట వ్యాధులు వ్యాపించడం వల్ల ప్రతిపాడి రైతు టీకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులను సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ సరిత అన్నారు. సమావేశంలో ఎంపీడీవో కష్ణయ్య, తహశీల్దార్ బెన్నురాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో సమస్యలపై నిలదీస్తున్న సర్పంచ్ డివి డిల్లెయ్య

తవ్వకాల్లో బయటపడ్డ పురాతన పునాదులు

ప్రజాశక్తి- నగరి: మండంలోని మాంగాడు గ్రామంలోగల అలిమేలు మంగమ్మ ఆలయ ఆవరణలో నిర్మాణ పనుల నిమిత్తం తవ్వకాలు జరుపగా పురాతన ఆలయానికి సంబందిత పునాదులు వెలికిచూశాయి. ఈ ఆలయానికి శతాబ్దాల చరిత్ర ఉందని రాయలకాలంలో నిర్మించినదని గ్రామస్థులు చెబుతుండగా వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో అతిపెద్ద ఆలయం ఉండేదని కాలక్రమేణా అది భూగర్భంలో కలిసిపోయిందని గర్భగుడి మాత్రమే మిగిలిందని పూర్వీకులు చెప్పేవారని కొందరంటున్నారు. కాగా గతంలో ఆలయ నిర్మాణ పనులు చేపట్టిన సమయంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన తవ్వకాల్లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలు, మూలస్థాన విగ్రహాలకు కవచములు, పూజా సామగ్రి అయిన తట్ట, చెంబు బయటపడ్డాయి. ఆ విగ్రహాలు అప్పట్లో చోరీకి గురికావడం ఆపై పక్కనే ఉన్న చెరువులో ప్రత్యక్షమవడంతో భద్రత నిమిత్తం దేవాదాయశాఖ వారు విగ్రహాలను స్వాధీనం చేసుకొని సాలార్‌జంగ్ మ్యూజియంకు చేర్చారు. అప్పటినుంచి ఆలయంలోని విగ్రహానికి మాత్రమే గ్రామస్థులు పూజలు చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం గ్రామస్థులందరూ కలిసి ఆలయనిర్మాణ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు శనివారం పనులు చేపట్టగా గతంలో ఆ ప్రాంతంలో ఆలయం ఉన్నందుకు సంబంధిత పునాదులు బయటపడ్డాయి. పెద్దపెద్ద రాతిబండలపై ఇటుకలను సున్నం,బెల్లం మిశ్రమంతో కట్టిన ఆనవాళ్లు కనిపించాయి.

సైనిక పతాక నిధికి విరాళం

ఆదాయపు పన్ను రాయితీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యుల సహాయార్థం సాయుధ దళాల పతాకనిధికి ఇచ్చిన విరాళాలకు ఆదాయపు పన్ను చట్టం 1961, సెక్షన్ 80 కింద ఆదాయపు పన్ను మినహాయింపు కలదని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ విరాళాలను నేరుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబర్ 62125384416 అకౌంట్‌లో జమ చేయవచ్చని లేదా నేరుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో చెల్లించి రశీదు పొందగలరని ఆయన తెలియజేశారు. మరిన్ని వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఫోన్‌నెంబర్ 86888 17824 లేదా 73824 07242లో సంప్రదించాలని ఆయన వివరించారు. ఈ నిధులను దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల కుటుంబ సంక్షేమానికి మాజీ సైనికుల సంక్షేమానికి, వారి పునరావాసంకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయ శంకర్‌రెడ్డి తెలిపారు.

జోనల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నగరి: మండలంలోని నాగరాజకుప్పం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన జోనల్స్ పోటీల్లో నగరి వశిష్ట విద్యాలయకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బాలుర బాల్‌బాడ్మింటన్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి కేసీ తేజేష్ జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకోగా షాట్‌పుట్ సీనియర్ బాయ్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను కార్తికేయన్, రూబన్‌రాజ్ అందుకున్నారు. జావెలిన్‌త్రో విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను కార్తికేయన్, ఆకాష్, డిస్కస్‌త్రోలో ప్రథమ బహుమతిని రూబన్‌రాజ్, జూనియర్‌బాయ్స్‌లో ఖోఖోలో రన్నర్స్, జూనియర్ బాయ్స్ రిలే 400లకు 100 మీటర్ల నందు తతీయ బహుమతిని వశిష్ట విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపి పథకాలు గెలుచుకున్న విద్యార్థులను పీఈటీ విజయ్‌ని ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, రిటైర్డ్ ఎంఈవో జయచంద్రుడు అభినందించి సన్మానించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇస్మాయిల్

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న పి.ఇస్మాయిల్ జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు ప్రధాన ఉపాధ్యాయురాలు కుసుమాంబ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన చిత్తూరు లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్లో నిర్వహించిన సదరన్ ఇండియా జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో ఇస్మాయిల్ పాల్గొని వ్యక్తిగత విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి గైడెన్స్ ఇచ్చిన ఉపాధ్యాయులు ప్రసాద్ బాబును, విద్యార్థిని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

పేదలందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు

జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు ఉచితంగా రూ.25లక్షల వరకు వైద్యసేవలు అందించే నిమిత్తం నూతనంగా రూపొందించిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఏ సుదర్శన్ శనివారం మండలంలోని 180 కొత్తపల్లి గ్రామంలో తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా రూ.25లక్షల వరకు ఉచితంగా అనేక రకాల వైద్యసేవలను పొందేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు టిడిపి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలం తెలుగుదేశం పార్టీ సమావేశం ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు టిఎం. బాబు నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ కమిటీలు మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మంత్రిని కలిసిన మండల నాయకులు

ప్రజాశక్తి- బంగారుపాల్యం: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్‌రెడ్డి శనివారం తిరుపతిలో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలో తాజా రాజకీయ పరిస్థితులు, అభివద్ధి గురించి చర్చించారు. వైయస్సార్ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, కట్టమంచి బాబి ఉన్నారు.

ఆటల జాతర.. ఆడుదాం ఆంధ్ర..

నగరిలో..

బైరెడ్డిపల్లిలో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే 'ఆడుదాం ఆంధ్రా' క్రీడాసంబరానికి మద్దతుగా వైయస్ఆర్ యువజన విభాగం ఆధ్వర్యంలో చిత్తూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని వివేకానంద సర్కిల్ నుండి గాంధీ సర్కిల్ వరకు వేలాది మంది యువకులు ర్యాలీ చేపట్టారు. వైసిపి జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్, ధరనీష్ రెడ్డి, మురళీరెడ్డి, మహేంద్ర, జ్ఞానేంద్ర రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్ర మైన రామకుప్పంలో శనివారం ఆడుదాం...ఆంధ్ర కార్యక్రమం పై ఎంపీడీఓ రాధాకష్ణ ఆధ్వర్యంలో అవగాహన రాలీ నిర్వహించారు. యువత, విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాన్ని పెంపొందించేందుకు గాను ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ర్యాలీలో ఎంపీడీఓ రాధాకష్ణ, ఎంఈఓ2 నారాయణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరి: క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు ఆటల జాతర లాంటిందని మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. శనివారం ఓంశక్తి ఆలయం నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ విశిష్టతను తెలియజేసే విధంగా మున్సిపల్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని క్రీడల్లో తమ ప్రతిభను కనబచరి భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలన్నారు. ఎంపీపీ భార్గవి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం, మెప్మా అధికారి సునీత పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సాహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం..ఆంధ్ర.. క్రీడలను ప్రారంభించనుందని ఎంపీపీ లతబాలాజీ తెలిపారు. శనివారం ఈకార్యక్రమం పై విద్యార్థులతో కలసి నగరవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను జాతీయ క్రీడాకారులకు గుర్తింపు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆడుదాం.. ఆంధ్రా క్రీడలకు ఈనెల 26న నుంచి శ్రీకారం చుట్టనుందని పేర్కొన్నారు. ఇప్పటికే క్రీడాకారులు పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు చేసుకుని క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం ఎంపీడీవో మోహన్ మురళీ మాట్లాడుతూ గ్రామీణులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం పెంచుకునేందుకు ఈకార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా ప్రభుత్వం ఈక్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నాయని అన్నారు. స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంఈవో విజయ కుమార్. ఈవోఆర్డీ లక్ష్మీపతి, ఈవో పీఎస్ మణి, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

బంగారుపాళ్యం: ఆడుదాం..ఆంధ్రను జయప్రదం చేయాలని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి అన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాల నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, వైస్ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ వాణిప్రియ, ఉమాదేవి, ఎంపీటీసీ హేమచంద్ర ఉష, ఇన్చార్జి తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంఈఓలు నాగేశ్వరరావు, రమేష్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ దేవి, ఎంపీపీ ఎం.రెడ్డప్ప, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆడదాం ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, వార్డు వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

సోమల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రీడలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కషి చేయాలని ఎంపీడీవో నాగరాజు అన్నారు. శనివారం మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాలలో ఆడుదాం ఆంధ్ర పోటీలపై విద్యార్థులు ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు ర్యాలీలను నిర్వహించారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ అమాస మోహన్, వైస్ఎంపీపీ ప్రభాకర్, అధికారులు శివకుమార్, శివ రత్నమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి పర్వతం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

బంగారుపాళ్యం (పూతలపట్టు): యువత క్రీడల్లో రాణించాలని పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మురళీమోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం మండలాధ్యక్షులు దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం నేతత్వంలో జరిగే ఈటోర్నమెంట్‌కు మండలంలోని పలు పంచాయతీల నుంచి ఔత్సాహిక టీం సభ్యులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం యువకులతో కలసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరచారు. యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. టోర్నమెంట్‌కు సహకరించిన ఎన్ఆర్ఐలు శ్యామ సుందరం, బాలకష్ణ అభినందనలు తెలిపారు. బొమ్మన శ్రీధర్, యువరాజులు నాయుడు, చంద్రమౌళి, కాంతారావు, లక్ష్మీనారాయణ, నాగరాజ నాయుడు, నిర్వాహకులు మోహన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

వేడుకగా వైకుంఠ ఏకాదశి



గుడిపల్లిలో ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి- నగరి: మున్సిపల్, మండల ప్రాంతాల్లోని ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. పట్టణ పరిధిలో టీటీడీ ఆధీనంలోని కరియమాణిక్య స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం ఐదు గంటల నుంచే భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. ఏకాదశిని పురస్కరించుకొని వైకుంఠద్వారంలో వెళ్లి ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్యసామిని భక్తులు దర్శించుకున్నారు. ఏఈఓ పార్థసారథి, డిప్యూటీ ఈవో నాగరత్నమ్మ, సూపరింటెండెంట్ రమేష్, ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో స్వామి అమ్మవార్లను పలువురు భక్తులు వైకుంఠ ద్వారంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఆలయ మేనేజర్ నల్ల వెంకటేష్‌రెడ్డి, వేపంజేరి కలిజవేడు మాజీ సర్పంచులు పెద్దిరెడ్డి, హరిత పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి మూలవిరాట్‌ను అభిషేకించి, పట్టువస్త్ర సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. టీటీడీ ఆధ్వర్యంలో అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఏఈవో పార్థసారథి, టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్, అర్చకులు దాశరథి, గోపాలాచారి, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలం కనమనపల్లి గ్రామంలోని శ్రీవరదలస్వామి ఆలయంలో వైకుంఠఏకాదశి సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరికి స్థానిక సర్పంచ్ భాస్కర్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు స్వాగతం పలికి దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు.

నగరిలో..

కార్వేటినగరంలో..

పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణాదేవి (ఏడిఏ) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లల హాజరు పట్టికను, పాఠశాల పరిశుభ్రత, నాడు- నేడు పనులను తనిఖీ చేశారు. ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, సిబ్బంది పాల్గొన్నారు

అధికార పార్టీపై ఉమ్మడి పోరు

మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి

ప్రజాశక్తి- వికోట: తెలుగుదేశం, జనసేన పార్టీలకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి అసహనంతో అధికార వైసిపి పిరికిపంద చర్యలతో అక్రమకేసులతో భయపెట్టాలని చూడడం అవివేకమని అధికార పార్టీపై ఇక ఉమ్మడి పోరు కొనసాగిస్తామని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కష్ణాపురం పంచాయతీ పరిధి గ్రామాల్లో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోట్లపల్లి మద్దిరాళ్ళ గ్రామాల్లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కష్ణాపురం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొమ్మరమడుగు గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అమరనాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, నాయకులు చౌడప్ప, రాంబాబు, సోమశేఖర్ ధీరజ్, లక్ష్మణ్, నారాయణస్వామి, విశ్వనాథ్‌రెడ్డి, శబరీష్, లత, మురుగేష్ పాల్గొన్నారు

క్రైం న్యూస్

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి - రామకుప్పం

అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య మండలంలో కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు... వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో కర్ణాటక సరిహద్దు అయిన దేవరబండ వద్ద శనివారం శివకుమార్ (23)ఆత్మహత్య చేసుకోవడంతో మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. మృతుడి ది సరిహద్దులోని కర్ణాటక బార్డర్, బాలిరెడ్డి కొత్తూరు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించమన్నారు. ఇంటి కలహాలతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానాలు వ్యక్తం చేశారు. కర్ణాటక కృసంబల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి

రూ.5లక్షలు సాయం

ఆర్థికసాయం అందిస్తున్న జిల్లా అధికారులు

ప్రజాశక్తి- యాదమరి: విద్యుదాఘాతంతో మృతి చెందిన అభి కుటుంబానికి చిత్తూరు జిల్లా జెడ్పి వైస్‌ఛైర్మన్ ధనుంజయరెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ కష్ణారెడ్డి ఆర్థిక సాయం అందించారు. కీనాటంపల్లికు చెందిన ఇంటర్మీడియట్ చదివే అభి అనే అబ్బాయి కరెంటుషాక్‌కు గురై మరణించిన సంగతి తెలిసిందే. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జడ్పీ సీఈఓ హామీ మేరకు మరణించిన అబ్బాయి కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.5లక్షల చెక్కును జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో కలిసి అందజేశారు. జడ్పీ వైస్‌ఛైర్మన్ బి.ధనంజయ రెడ్డి, జడ్పీ సీఈఓ పి.ప్రభాకరరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పాల్గొన్నారు.

చిత్తూరులో..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ, మెప్మా సహకారంతో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న గిరింపేటలోని నిరాశ్రయుల వసతి గహంలో క్రిస్మస్ ముందస్తు సంబరాల్లో భాగంగా నిరాశ్రయులకు నూతన వస్త్రాలు చీరలు, లుంగీలు సపోర్ట్ సంస్థ అధ్యక్షులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా జోసెఫ్ రాజ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఆత్మకూరు ఈఎంసి ఫౌండేషన్ ప్రతినిధి ఎడ్వర్డ్ గారి సహకారంతో గత నాలుగు సంవత్సరాలుగా నిరాశ్రయులకు దుప్పట్లు నూతనవస్త్రాలు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈఎంసి ఫౌండేషన్ ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో 5వేల మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో వసతి గహ మేనేజర్ ప్రమీల, కోఆర్డినేటర్ సుబ్రమణ్యం, కేర్‌టేకర్ ప్రసన్న, ఇంద్రాణి నిరాశ్రయులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణా సంస్థ డైట్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ మతాలకు అతీతంగా ఛాత్రోపాధ్యాయులు అన్ని రకాలైన పండుగలను వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేసి సాంసతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, డైట్ అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: స్థానిక సంతపేట నాగాలమ్మ గుడివీధిలోని బందావన్ పాఠశాలలో శనివారం ముందుగా మేరీ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. స్థానిక సంతపేట నందుగల బందావన్ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయని పాఠశాల కరస్పాండెంట్ శైలజకుమారి తెలియజేశారు పిల్లలందరూ శాంటా క్లాస్ వేషధారణలో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. పిల్లలు వివిధ రకాలైన నత్యాలు పాటలతో అందర్ని ఆకట్టుకున్నారు.

హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియంలో..

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక రామ్‌నగర్ కాలనీలోని హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

చిత్తూరులో..

గంగాధర నెల్లూరు: క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వేల్కూర్ షాలోమ్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దకాలువ పంచాయతీ మిట్ట దళితవాడ చర్చిలో చిత్తూరు ఆనంద్ టెక్స్టైల్స్ ఎండి సుధమ్మ సహకారంతో దుప్పట్లు, టిడిపి నేత పుత్తూరు గ్యాస్ ఏజెన్సీ యజమాని రవి, వేలూరు సిఎస్ఐ దయాసిస్ ట్రెజరర్ సుందర్‌రాజుల సహకారంతో నిత్యావసరాలను 150 మందికి పంపిణీ చేశారు.

గంగవరం: మండలంలోని ఈలపట్ల శ్రీకోనేటిరాయ స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారదర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుప్పం: కుప్పం నర్సింగ్ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌జె.విమల ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీఎన్ విద్యాసంస్థల అధ్యక్షులు బిసి నాగరాజు విచ్చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకుంది. కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌రాజు, సీఈవో సాగర్‌రాజు, బిసిఎన్ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికోట: మండల కేంద్రమైన వీకోటలోని నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ విద్యార్థుల్లో మతసామరస్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు, ఏజీఎం ఫణి, ఆర్ఐ ప్రసాద్, ఏవో రాజుల పాల్గొన్నారు.



కార్వేటినగరంలో..

కుప్పంలో..

వికోటలో..

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ చోళమండలం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చిత్తూరు శాఖ, బ్రాంచ్ మేనేజరు వారి సూచనలు మేరకు తెలియజేయడ మేమనగా నా క్లయింట్ యొక్క కస్టమరు గారైనా జి.సునీత భర్త గారైన జి.జయరామ మందడి @ చింతపెంట జయరామ మందడి గారికి క్రింది షెడ్యూలు దాఖల ఆస్తి తన భర్త గారి వలన రిజిష్టరు దాన పత్రము తేది 30.10.2013 దస్తావేజు నెం. 4428/2023 ద్వారా సంక్రమించి స్వాధీనంలో కలదు. సదరు జి.సునీత యొక్క భర్త గారి పేరు జి.జయరామ మందడి @ చింతపెంట జయరామ మందడి ఇరుపేర్లు తన భర్త గారిని పిలవబడునని వేరే వ్యక్తులు ఏవ్వరు లేరని తెలిపియున్నారు. సదరు విషమై ఎవరికైనా ఏమైన అభ్యంతరములు అక్షేపణలు వుంటే ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన చిరునామాకు వ్రాతపూర్వకంగా తెలియజేయగలరు. అనంతరం వచ్చు అభ్యంతరములు, అక్షేపణలు పరిశీలించబడవు.

Schedule : (As per Regd. Sale Deed dt. 30-10-2013 / Doc No. 4428/2023 in favour of Smt. G.Sunitha) Chittoor District, Pakala Sub-District, Puthalapattu Mandalam, Potukanuma Village Accounts. Survey No. 750/5 in that vacant site bounded on the **East :** Vacant Site of G.Nagaraja mandadi, **West :** Vacant Site of G.Markonda Mandadi, **North:** House of C.Saradamma, **South :** Road, in between measuring : East - West : 28 1/2 or 8.69 mts. North-South : 33ft of 10.06 mts, Admeasuring 940.5 sq.ft. or 104.5 sq.yards of vacant site fully.

Sd/- A.SURESH, LLM., MBA, Advocate
Cell : 9246997297, 9030442579.
D.No.19-42-SB-620,Raja Reddy Colony,
S.T.V.Nagar, Tirupati - 517501.
Email : suresh1329advocate@gmail.com